ఆర్-3 కాల్వ పక్కన ఇండ్లలోకి వరద

నేరేడుచర్ల, అగస్టు 8 : సాగర్ ఎడమ కాల్వకు నీటిని విడుదల చేయడంతో జాన్‌పహాడ్ మేజర్ పరిధిలోని ఆర్-3 కాల్వ ఉధృతంగా ప్రవహిస్తున్నది. దీంతో పట్టణంలోని మిర్యాలగూడ రోడ్డులో గల టౌన్ హాల్ సమీపంలో కాల్వ పక్కన ఉన్న ఇండ్లలోకి వరద వచ్చి చేరుతుండడంతో గృహస్తులు ఇబ్బందులు పడుతున్నారు. మరికొన్ని ఇండ్లలో ఊట నీరు వస్తుండడంతో వస్తువులన్నీ తడుస్తున్నాయి. నీటి విడుదలకు ముందు ఎన్ఎస్పీ సిబ్బంది కాల్వలో కొంత మేర పూడిక తీసినప్పటికీ సమయాభావం వల్ల మరికొన్ని చోట్ల అలాగే వదిలేశారు. పూర్తిస్థాయిలో పూడిక తీస్తే ఈ సమస్య ఉండేది కాదని బాధితులు వాపోతున్నారు.

ఇండ్లలోకి వచ్చిన నీళ్లు

కాల్వ కట్ట ఆక్రమణ వల్లే సమస్య : డీఈ

విషయం తెలుసుకున్న ఎన్ఎస్పీ డీఈ అమరేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి కాల్వ వెంట ఇండ్లను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ కాల్వ కట్ట ఆక్రమణ వల్లే ఈ సమస్య వచ్చిందని పేర్కొన్నారు. ఇండ్లు ఉన్న వైపు అసలు కట్ట లేకుండా తీసేయడం వల్లే నీరు లోపలికి వస్తుందన్నారు. 68 క్యూసెక్కుల నీరు వదలాల్సి ఉండగా 65 క్యూసెక్కులే వదలుతున్నామని, ఇప్పుడు 50 క్యూసెక్కులకు తగ్గించినట్లు తెలిపారు. ఇంకా తగ్గిస్తే కాల్వ చివరి రైతుల భూములకు నీరు అందదని, పెంచితే కాల్వకట్టను ఆక్రమించుకున్న చోట ఇండ్లలోకి నీళ్లు వస్తాయని స్పష్టం చేశారు.

40 ఏళ్లుగా ఈ సమస్య లేదు

ఇంట్లోకి ఊట నీరు వస్తుండడంతో సామాన్ మొత్తం తడిసిపోతుంది. 40 ఏళ్లుగా కాల్వ పక్కనే ఉంటున్నం. ఎప్పుడూ ఇలా నీళ్లు రాలేదు. కాల్వ పక్కన మొత్తం చెట్లు పెరిగినయ్, చెత్త చెదారం నిండి నీళ్లు ఇంట్లకు వస్తున్నయి. వెంటనే చెత్త తొలగించాలి.

– ఎరమళ్ల వెంకటమ్మ

విద్యార్థుల అభ్యసన సామర్థ్యం పెంచాలి : పూజా పాటిల్

● ప్రాథమిక పాఠశాలను సందర్శించిన ఎన్సీఈఆర్టీ బృందం

సూర్యాపేట అర్బన్, అగస్టు 8 : విద్యార్థుల అభ్యసన సామార్థ్యాన్ని పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఎన్సీఈఆర్టీ ఢిల్లీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూజా పాటిల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జీపీఎస్ ప్రాథమిక పాఠశాలను గురువారం ఆమె సందర్శించి మాట్లాడారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు బోధించే విధానం, పిల్లల సామర్థ్యం, బేస్ టెస్ట్ వంటి అంశాలపై అధ్యయనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నిర్వహించిన పరీక్ష ఆధారంగా తిరిగి 3 నెలల తరువాత మరోసారి పరీక్ష నిర్వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారి అశోక్, దేవరశెట్టి జనార్దన్, శ్రవణ్‌కుమార్, కస్తూరి శ్రీదేవి, శ్రీనివాస్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ పూజను సన్మానిస్తున్న పాఠశాల సిబ్బంది

బోనాల పండుగకు భద్రత కట్టుదిట్టం : డీఎస్పీ రవి

బొడ్రాయిబజార్, ఆగస్టు 8 : ఈ నెల 11న సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఊర ముత్యాలమ్మ బోనాల పండుగకు కట్టుదిట్టమైన పోలీస్ భద్రత కల్పించనున్నట్లు డీఎస్పీ రవి తెలిపారు. ఊర ముత్యాలమ్మ ఆలయాన్ని గురువారం ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో పట్టణ సీఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, ఏఎస్ఐ శంకర్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట ముత్యాలమ్మ ఆలయాన్ని పరిశీలిస్తున్న డీఎస్పీ రవి

ఘనంగా బోనాలు

తిరుమలగిరి(నాగారం) : నాగారం మండల కేంద్రంతో పాటు వర్ధమానుకోట, నాగారం బంగ్లా, నర్సింహులగూడెం, పేరబోయినగూడెం, ఫణిగిరి, మామిడిపల్లి గ్రామాల్లో గురువారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వచ్చి మొక్కులు చెల్లించుకున్నారు.

నాగారం : నాగారం బంగ్లాలో బోనాలెత్తుకొస్తున్న మహిళలు

నేడు ముత్యాలమ్మ పండుగ

నేరేడుచర్ల : మున్సిపాలిటీ పరిధిలోని పాత నేరేడుచర్లలో ఈనెల 9న ముత్యాలమ్మ పండుగ నిర్వహించాలని గ్రామ పెద్దలు గురువారం నిర్ణయించారు. ఈ సందర్భంగా గ్రామంలోని దేవతల విగ్రహాలు, ఆలయాలు, బొడ్రాయిని రంగులు వేసి ముస్తాబు చేశారు. ముత్యాలమ్మ, దాలం బాలమ్మ, కోట మైసమ్మ, వన దేవతలకు ప్రత్యేక పూజలు చేసి వనభోజనాలకు వెళ్లనున్నారు.

పోలీసుల దాడిని నిరసిస్తూ న్యాయవాదుల ర్యాలీ

కోదాడ, ఆగస్టు 8 : జనగామ పోలీస్‌స్టేషన్‌లో న్యాయవాద దంపతులపై దాడి చేసిన పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ, రాష్ట్ర బార్ అసోసియేషన్ ఫెడరేషన్ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణ నాయకులు గురువారం కోర్టు నుంచి తెలంగాణ తల్లి విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అధ్యక్షుడు ఎస్ఆర్‌కే. మూర్తి మాట్లాడుతూ మహిళా న్యాయవాది అని కూడా చూడకుండా పోలీసులు ఆమెపై దాడికి పాల్పడడం దారుణమన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నర్సింహారావు, ప్రధాన కార్యదర్శి రామిరెడ్డి, సభ్యులు వెంకటేశ్వర్‌రావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, ఎస్‌కె నాగుల్‌పాషా, నవీన్, హేమలత, బాదే దుర్గ, ధనలక్ష్మి, సీనియర్ న్యాయవాదులుపాల్గొన్నారు.

కోదాడలో విధులు బహిష్కరించి ర్యాలీ నిర్వహిస్తున్న న్యాయవాదులు

సూర్యాపేటలో నిరసన

సూర్యాపేట లీగల్ : పట్టణ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు ఎన్.సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి డి.మల్లయ్య, సీనియర్ న్యాయవాది భిక్షమయ్యగౌడ్, జటంగి వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

6 గ్యారెంటీలు నెరవేర్చాలంటూ కలెక్టరేట్ ఎదుట ధర్నా

బొడ్రాయిబజార్, ఆగస్టు 8 : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని సీపీఐఎంఎల్ మాస్‌లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చాలని పార్టీ ఆధ్వర్యంలో గురువారం సూర్యాపేట కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, కారింగుల వెంకన్న, ఎర్ర అఖిల్‌కుమార్, పార్టీ, వాసా పల్లయ్య, పేర్ల నాగయ్య, గొడ్డలి నర్సయ్య, మారసాని చంద్రకళ, సయ్యద్ హుస్సేన్, వాసా కరుణాకర్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐఎంఎల్ మాస్ లైన్ పార్టీ నాయకులు

ఫణిగిరి సబ్ స్టేషన్‌లో విద్యుత్‌కు అంతరాయం

తిరుమలగిరి(నాగారం), ఆగస్టు 8 : నాగారం మండలంలోని ఫణిగిరి సబ్‌స్టేషన్ పరిధిలో గల ఈటూరు, అనంతారం, మాలిపురం, మామిడిపల్లి, ఫణిగిరి గ్రామాల్లో నేటి మధ్యాహ్నం 3గంటల నుంచి 5.30 వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ ఏఈ మహేంద్రకుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా కలిగే అంతరాయాన్ని ప్రజలు గమనించి సహకరించాల్సిందిగా కోరారు.

స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించాలి

● కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

సూర్యాపేట, ఆగస్టు 8 : స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అధికారులతో స్వాతంత్ర దినోత్సవ ఏర్పాట్లపై అడిషనల్ ఎస్పీ నాగేశ్వర్‌రావుతో కలిసి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. అన్ని శాఖల ద్వారా చేపట్టే అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలు క్లుప్తంగా అందించాలని సూచించారు. పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే స్వాతంత్ర వేడుకలకు ఇన్‌చార్జి అధికారిగా సూర్యాపేట ఆర్డీఓ వేణుమాధవ్‌ను నియమించినట్లు తెలిపారు. అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా పనిచేయాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్డీఓ వేణుమాధవ్, జడ్పీసీఈఓ అప్పారావు, సీపీఓ కిషన్, డీటీడీఓ శంకర్, డీఈఓ అశోక్, డీసీఓ మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

తిరుమలగిరిలో మొక్క నాటుతున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

తిరుమలగిరి : తిరుమలగిరిలో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ బుధవారం మొక్కలు నాటారు. అనంతరం స్థానిక పీహెచ్ఎసీ, తాసీల్దార్ కార్యాలయం సందర్శించి రికార్డులు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్ పర్సన్ అనసూయ, కమిషనర్ రామదుర్గారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని కుక్కడం ఆవాసం లాఖ్య తండా రోడ్డుకు ఇరువైపులా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ గురువారం మొక్కలు నాటారు. అనంతరం ఉపాధి కూలీలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. నూతన పీహెచ్‌సీలో పరికరాల కోసం రూ.లక్ష మంజూరు చేస్తున్నట్టు ప్రకటించారు. జడ్పీహెచ్ఎస్‌లో మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట డీపీఓ యాదగిరి, జడ్పీ సీఈఓ అప్పారావు, డీఎల్‌పీఓ నారాయణరెడ్డి, డిప్యూటీ సీఈఓ శిరీష, ఎంపీడీఓ సత్యానారాయణరెడ్డి, తాసీల్దార్ అమీన్‌సింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అఖిల్ ఉన్నారు.

నేడు ఎమ్మెల్యే సామేల్ రాక

మద్దిరాల, ఆగస్టు 8 : స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడానికి ఎమ్మెల్యే మందుల సామేల్ రానున్నట్టు కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు ముక్కాల అవిలమల్లు గురువారం తెలిపారు. లబ్ధిదారులు, కార్యకర్తలు హాజరు కావాలని సూచించారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థికసాయం

మద్దిరాల, ఆగస్టు 8 : మండలంలోని ముకుందాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త పులుగుజ్జు అవిలయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ గురువారం అవిలయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ పంపిన రూ.10 వేల ఆర్థిక సాయాన్ని వారికి అందించారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ బెజ్జెంకి శ్రీరాంరెడ్డి, నాయకులు కుందూరు విష్ణువర్ధన్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, చంద్రమౌళి, రాజు, సుంచు అవిలయ్య, రాజేంద్రప్రసాద్‌రావు, మారెల్లి యాకయ్య తదితరులున్నారు.

నేడు మాజీ ఎమ్మెల్యే కిశోర్ రాక

మండలంలోని ముకుందాపురం గ్రామంలో నేడు జరుగనున్న మత్యాలమ్మ పండగకు మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రానున్నట్లు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎస్ఏ రజాక్ తెలిపారు.

సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ అజయ్‌కుమార్

నడిగూడెం, ఆగస్టు 8 : సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ అజయ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని గురుకుల పాఠశాలలో గురువారం సైబర్ నేరాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆకతాయిలు ఇబ్బందులకు గురి చేస్తే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రైవేట్ దవాఖానలో వ్యక్తి మృతి

– వైద్యం వికటించడమే కారణమని బాధిత కుటుంబం ఆందోళన

సూర్యాపేట టౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ దవాఖానలో వైద్యం వికటించి వ్యక్తి మృతి చెందాడని బంధువులు గురువారం ఆందోళనకు దిగారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామానికి చెందిన శివరాత్రి ఇద్దయ్య(62) మోకాలి నొప్పికి ఆపరేషన్ చేయించుకునేందుకు దవాఖానలో చేరాడు. వైద్యులు మొదట ఓ ఇంజక్షన్ చేయగా ఇద్దయ్య అపస్మారక స్థితికి వెళ్లాడని, అనంతరం మరో ఇంజక్షన్ వేయగానే మృతి చెందాడని బంధువులు ఆరోపిస్తున్నారు. మృతి చెందిన విషయాన్ని తమకు తెలుపకుండా నిర్వాహకులు మెరుగైన చికిత్స అంటూ ప్రభుత్వ జనరల్ దవాఖానకు అంబులెన్స్‌లో మృతదేహాన్ని తరలించారని ఆవేదన వ్యక్తం చేశారు.

రోడ్లిలా.. బడికెళ్లేదెలా?

గ్రామాల్లోని రోడ్లు అస్తవ్యస్తంగా మారడం తో స్థానికులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షానికే మట్టిరోడ్లు చిత్తడిగా మారుతున్నాయి. నాగారం మండలం పస్తాల, అర్వపల్లి మండలం వేల్పుచర్ల గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయి. గ్రామాల్లో సీసీరోడ్లు లేక బురద రోడ్డుపైనే నడుచుకుంటూ విద్యార్థులు పాఠశాలలకు వెళ్తున్నారు. అధికారులు స్పందించి సీసీరోడ్లు వేసి సమస్యను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు కోరుతున్నారు.

– తిరుమలగిరి(నాగారం)/ అర్వపల్లి, ఆగస్టు 8

నాగారం మండలం పస్తాలలో బురద మయంగా మారిన రోడ్డు మీది నుంచి పాఠశాలకు వెళ్తున్న విద్యార్థులు

అర్వపల్లి మండలం వేల్పుచర్లలో చిత్తడిగా మారిన బురద రోడ్డుపై విద్యార్థులు

మనస్తాపంతో మహిళ ఆత్మహత్య

సూర్యాపేటటౌన్, ఆగస్టు 8 : జిల్లా కేంద్రంలో ఓ మహిళ మనస్తాపంతో గురువారం బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని సీతారాంపురానికి చెందిన బల్సూకూరి కళమ్మ (45) భర్తతో కలిసి కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగించేది. కళమ్మ కూమారుడు సందీప్ జల్సాలకు అలవాటు పడి అప్పులు చేశాడు. అప్పిచ్చిన వారు ఇంటికి వచ్చి కళమ్మను నిలదీయడంతో తీవ్ర మనస్తాపానికి గురైన ఆమె రాత్రి 7గంటలకు ఇంటి నుంచి వెళ్లిపోయి నల్లచెరువు సమీపంలోని అయ్యగారి బావిలో దూకి ఆత్మహత్యకు పాల్పడింది. భర్త తిరుపతయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బేతవోలులో వ్యక్తి..

చిలుకూరు, ఆగస్టు 8 : మండల పరిధిలోని బేతవోలు గ్రామంలో గురువారం ఓ వ్యక్తి ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన జిలకర రమేశ్(45) వ్యవసాయ కూలీ. కొంత కాలంగా కుటుంబ సభ్యులకు దూరంగా గ్రామ శివారులోని మైలార్‌శెట్టి రామకోటయ్య ఇంట్లో అద్దెకు ఉంటున్నాడు. బుధవారం రాత్రి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గురువారం ఉదయం 7 గంటల వరకు బయట కు రాకపోవడంతో యజమాని కిటికీలో నుంచి చూడగా రమేశ్ విగతజీవిగా కనిపించాడు. కుటుంబ సభ్యులకు దూరంగా ఉండడం వల్లే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని మృతుడి బంధువులు పేర్కొన్నారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కుమారుడు వెంకటేశ్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురభి రాంబాబుగౌడ్ తెలిపారు.

బైక్‌పై వెళ్తున్న దంపతులకు ఆకతాయిల వేధింపులు

చివ్వెంల, ఆగస్టు 8 : బైక్‌పై వెళ్తున్న దంపతులను మద్యం మత్తులో ఉన్న ముగ్గురు యువకులు అడ్డగించి వేధింపులకు గురి చేసిన ఘటన సూర్యాపేట జిల్లాకేంద్రంలోని కుడకుడ శివారులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. దంతాలపల్లి రహదారి పరిధిలోని ఓ గ్రామానికి చెందిన భార్యాభర్తలు వ్యక్తిగత పని నిమిత్తం గురువారం బైక్‌పై సూర్యాపేటకు వచ్చి తిరుగు ప్రయాణంలో ఉండగా కుడకుడ శివారు వద్దకు రాగానే ముగ్గురు యువకులు పూటుగా మద్యం సేవించి వీరి బైక్‌ను ఆపినట్లు సమాచారం. స్పెషల్ బ్రాంచ్ ఏఎస్ఐ ముగ్గురు యువకులను అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

ఓపెన్ టెన్త్, ఇంటర్‌లో అడ్మిషన్లు

కోదాడ రూరల్, ఆగస్టు 8 : తెలంగాణ సార్వత్రిక విద్యాపీఠం అధ్వర్యంలో 2024 – 25 విద్యా సంవత్సరానికి గాను ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లు ప్రారంభమైన్నట్లు బాలాజీ డిస్టన్స్ ఎడ్యుకేషన్ అకాడమి, కోఆర్డినేటర్ బాణోతు బాలాజీనాయక్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 14 సంవత్సరాలు నిండిన వారు అర్హులని, వివరాలకు 99125 59988 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మేళ్లచెర్వులో ఎంపీడీఓకు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

హుజూర్‌నగర్ రూరల్ : సీనియర్ అసిస్టెంట్‌కు వినతి పత్రం అందిస్తున్న జీపీ కార్మికులు

పంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి : సీఐటీయూ

మేళ్లచెర్వు, ఆగస్టు 8 : గ్రామపంచాయతీల్లో వెట్టిచాకిరి చేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు వట్టిపు సైదులు ప్రభుత్వాన్ని కోరారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులతో కలసి ధర్నా చేశారు. అనంతరం ఎంపీడీఓ ఖాజా అజ్గర్ అలీకి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో యూనియన్ మండలాధ్యక్ష, కార్యదర్శులు వెంకన్న, వెంకటి, సైదులు, వెంకటేశ్వర్లు, ఉప్పలమ్మ, కిరణ్ పాల్గొన్నారు.

● మఠంపల్లి : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జీపీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయు జిల్లా నాయకుడు సయ్యద్ రన్‌మియా ఆధ్వర్యంలో సమ్మె చేశారు. కార్యక్రమంలో సైదా, ఉపాధ్యక్షుడు అంజయ్య, కార్యదర్శి వీరస్వామి, సిబ్బంది గురువారెడ్డి, దేవదానం, మైసయ్య, సైదా, కిట్టయ్య, రాకేశ్, నాగలక్ష్మి,నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

● నేరేడుచర్ల(గరిడేపల్లి) : గరిడేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా నాయకుడు యాకుబ్ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. యూనియన్ నాయకులు సైదులు, రాజు, నర్సిరెడ్డి, ముత్తయ్య పాల్గొన్నారు.

● మోతె : ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిర్వహించిన సఫాయి బంద్ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు చిట్యాల రవి చంద్ర, మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ, నాగమణి, నాగరాజు, కార్మికులు పాల్గొన్నారు.

● హుజూర్‌నగర్‌రూరల్ : స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసిన వారిలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శ్రీను, హసన్‌మియా పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

● ఎస్పీ సన్‌ప్రీత్ సింగ్

సూర్యాపేటటౌన్, ఆగస్టు 8 : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ అన్నారు. స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటి మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్ఐ నారాయణరాజు, డీసీఆర్‌బీ సీఐ పాండరి, పట్టణ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్, ఆర్ఎస్ఐలు, డీసీఆర్‌బీ, ఎస్‌బీ ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో మొక్క నాటుతున్న ఎస్పీ సన్ ప్రీత్ సింగ్

నేరేడుచర్లలో మొక్కలు నాటుతున్న అధికారులు

● నేరేడుచర్ల : 'స్వచ్ఛదనం – పచ్చదనం'లో భాగంగా పట్టణంలో గురువారం మున్సిపల్ చైర్మన్ బచ్చకూరి ప్రకాశ్ మొక్కలు నాటారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అశోక్ రెడ్డి, వైస్ చైర్మన్ అలక సరిత, కౌన్సిలర్లు నాగయ్య, షేక్. బాష, సాయిరాం, సరిత, లలిత, అధికారులు, ఆర్పీలు, పారిశుధ్య సిబ్బంది, ప్రజ ప్రతినిధులు పాల్గొన్నారు.

● నడిగూడెం : మండల పరిధిలోని తెల్లబెల్లి జడ్పీహెచ్ఎస్‌లో గురువారం ఎంపీఓ విజయకుమారి మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో హెచ్ఎంలు పద్మావతి, వీరస్వామి, నాయకులు నారాయణరావు, వీరబాబు, సీఆర్పీ నందిగామ రామారావు, కార్యదర్శి లక్ష్మీ ప్రవళిక, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

● సూర్యాపేట అర్బన్ : జిల్లా కేంద్రంలోని పశు వైద్యశాల ఆవరణలో డాక్టర్ పి.జానయ్య మొక్క నాటి మాట్లాడారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

● చివ్వెంల : మండల పరిధిలోని తిమ్మాపురం జడ్పీహెచ్ఎస్, పల్లెప్రకృతి వనం ఆవరణలో గ్రీన్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో గురువారం ఏపీఓ నాగయ్య మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రీన్ క్రాస్ సంస్థ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ తండు నాగరాజు, హెచ్ఎం ధనలక్ష్మి, సైదులు, విజయ్, నర్సయ్య, రాంబాబు పాల్గొన్నారు.

● తిరుమలగిరి(నాగారం) : నాగారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ అయిలయ్య మొక్కలు నాటారు. ఏఎస్ఐ వెంకటయ్య, రైటర్ శేఖర్, కానిస్టేబుళ్లు రవీందర్, నారాయణరెడ్డి, వీరూ నాయక్ పాల్గొన్నారు.

పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలి

● మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

బొడ్రాయిబజార్, ఆగస్టు 8 : విద్యార్థులు, పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ అన్నారు. 'స్వచ్ఛదనం–పచ్చదనం'లో భాగంగా గురువారం కుడకుడ జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులు, మహిళలకు సీజనల్ వ్యాధులు, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించి మాట్లాడారు. అనంతరం వీధి కుక్కల సంతాన నిర్మూలణ కేంద్రాన్ని సందర్శించారు. తడి, పొడి చెత్తతో సేంద్రీయ ఎరువు తయారీని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాస్, కౌన్సిలర్లు వేములకొండ పద్మ, పగిళ్ల సుమిల, మున్సిపల్ ఏఈ సుమంత్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, హెల్త్ అసిస్టెంట్ సురేశ్, టీఎంసీ శ్వేత, వార్డు అధికారి రామకృష్ణ, ఆర్పీ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

సూర్యాపేట : జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ

విద్యార్థులు పరిశుభ్రతను పాటించాలి

తిరుమలగిరి(తుంగతుర్తి) : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని ఆరోగ్య విస్తరణాధికారి రవికుమార్ అన్నారు. గురువారం తుంగతుర్తి కేజీబీవీ విద్యార్థులకు పరిసరాల, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కస్తూర్బా పాఠశాల ప్రత్యేక అధికారి బట్టిపల్లి మౌనిక, హెల్త్ అసిస్టెంట్ గాజుల సోమన్న, నరసింహాచారి, ఏఎన్ఎంలు భారతి, శైలజ పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

అర్వపల్లి : మండల పరిధిలోని కేజీబీవీలో సీజనల్ వ్యాధులపై సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చూనాయక్ గురువారం ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. సూపర్‌వైజర్ లలిత, ఎస్ఓ నాగారాణి, శిరీన్, జ్యోతి, ఉపాధ్యాయులున్నారు.

**పరిసర